నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

## ప్రభుత్వ కార్యాలయాలపై విద్యార్థులకు అవగాహన




**బాన్సువాడ నవంబర్ 10 ప్రభాతావార్త.**
ప్రభుత్వ కారణాలపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించిన పాఠశాల ఉపాధ్యాయులు అయ్యా సంతోష్. బోర్లమ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ సంస్థలు అనే పాఠ్యాంశంలో భాగంగా ఉపాధ్యాయుడు అయ్యల సంతోష్ ఆధ్వర్యంలో గ్రామక్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులకు గ్రామ స్థాయిలో ఉండే ప్రభుత్వ సంస్థలు గ్రామ పంచాయతీ,సహకార సంఘం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ%, అంగన్వాడీ కేంద్రం, పోస్ట్ ఆఫీస్,రేషన్ షాప్ తదితర సంస్థలను ప్రత్యక్షంగా చూపించి వాటిపైన అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రత్యక్ష బోధన ద్వారా పాఠ్యాంశాన్ని సులువుగా అర్థం చేసుకుంటారని ఈ విధంగా కార్యాలయాల పర్యటనలు చేపట్టినట్టు ఉపాధ్యాయుడు అయ్యల సంతోష్ తెలిపారు. ఈ పర్యటనలతో విద్యార్థులు ఎంతో ఆనంద వ్యక్తం చేశారు పాఠ్యాంశాలు సులువుగా అర్థమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సింలు, రెడ్‌క్రాస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**బాన్సువాడ నవంబర్ 10 ప్రభాతావార్త**



బాన్సువాడ నియోజకవర్గం లోని చందూర్ మండల ఘన్ పూర్ గ్రామంలో కొన్ని రోజుల క్రిందట ఉప సర్పంచ్ లాలయ్య ,పయ్యర్ల సాయగౌడ్ ఆనారోగ్యంతో మరణి ంచడం జరిగింది. వారి కుటుంబానికి పరామర్శించిన తెరాస పార్టీ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి. అనంతరం కొన్ని రోజుల క్రితం టి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిరాడి గంగాధర్ ద్విచక్ర వాహనం పై నుండి అదుపు తప్పి పడడంతో చెయ్యి విరగడం జరిగింది కావున వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. వారితో కలిసి మండల, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎదురేకా లెర్నింగ్ సెంటర్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిజామాబాద్ టౌన్ నవంబర్ 10 ప్రభాతవార్త**
నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల సుభాష్ నగర్‌లో ఎదురేకా లెర్నింగ్ సెంటర్‌ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ ఎదురేక సాఫ్ట్ వేర్ లెర్నింగ్ సెంటర్ నిజామాబాద్ నగరంలో బ్రాంచ్ ఏర్పాటు చేయడం సొంతోషకరమైన విషయం. సాఫ్ట్ వేర్ రంగం మొత్తం హైదరాబాద్ లోనే ఉండేది. ఐటీ హబ్ ల నిర్మాణాలు చేపట్టిన తరువాత ఐటి కంపెనీలు ద్వితీయ శ్రేణి నగరాల బాట పట్టాయి. కొద్దీ మాసాల్లో ఐటి హబ్ నిర్మాణం పూర్తవుతుంది.ఐటి హబ్ ప్రారంభం అయిన వెంటనే గ్రామీణ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గ్రామీణ ప్రాంత యువత కేదురేక లెర్నింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకొని ఉపాధి పొందలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్,నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,తెలంగాణ యూనివర్సిటీ %ఎజ% ప్రో.రవీంద్ర కుమార్ గుప్త,ముచుకుర్ నవీన్,నిర్వాహకులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలను ప్రలోభాలకు గురి చేస్తున్నారు

### బిజెపి జిల్లా ఇంఛార్జ్ బసవరాజ్



**బాన్సువాడ నవంబర్ 10 ప్రభాతావార్త**
బాంచల నియోజకవర్గంలో బిజెపి కార్యకర్తలను అధికార పార్టీ నాయకులు ప్రలోభలకు గురి చేస్తున్నారని గురువారం బిజెపి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి బసవరాజ్ సారయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన బిజెపి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అధికార పార్టీ చేపడుతున్న అక్రమ కేసులపై స్పందించారు. వర్ని మండలం బిజెపి అధ్యక్షునిపై శంకర్ అట్రాసిటీ కేసు పెట్టడంపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు బిజెపి కార్యకర్తలపై అని కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ బసవరాజ్ సారయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు .అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలపై అక్రమంగా కేసులు బరాయించేలా పోలీసులపై ఒత్తిడి తెస్తున్నారని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అండదండలతో బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం బిజెపి కార్యకర్తలు ప్రలోభ పెడుతున్నారని బెదిరించడం చేస్తున్నారని ప్రజాస్వామ్యంలో మానవ హక్కుల భంగం వాటిల్లుతుందని జరుగుతుందన అభిప్రాయం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా బిజెపి పార్టీ ఇంచార్జ్ బసవరాజు సారయ్య మల్లాది రెడ్డి మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్ గుడుగుట్ల శ్రీనివాస్ కోటగిరి మండల అధ్యక్షులు శ్రీనివాస్ దొరబాబు ఇతర బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జనాభా దామాషా ప్రకారం..
# రిజర్వేషన్ అమలు చేయాలి

**కామారెడ్డి, ప్రభాతవార్త**
బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా తేదీ10 నవంబరు 2022 గురువారం రోజున నిర్వహించిన సమావేశంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాప శివరాములు నేత మాట్లాడుతూ దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీల గురించి పట్టించుకోవడం లేదన్నారు దేశంలో అన్ని వర్గాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశంలో 60 శాతం ఉన్న బీసీలు 75 కోట్ల జనాభా కలిగి ఉన్నారు తేదీ 7 11 2022 రోజున సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పు రాజ్యాంగ మౌలిక తా ను దెబ్బతీసే తీర్పుగా చెప్పవచ్చు ఆర్థికంగా వెనుకబడిన తరగతులు అని చెప్తున్నా ఈ పేరుతోనే పెద్ద లోపం ఉన్నది గతం 30 ఏళ్లుగా ఈ కులమానం మూలంగా క్రిమిలేయర్ అనే కొలమానం వలన నష్టపోయిన బి సీల సంగతేంటి..? 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ఆధిపత్య కులాల జనాభా 12 నుంచి 20 శాతానికి మించి లేదు 2012 ఇరవై శాతంగా ఉన్న అగ్రకులాల వారిలో 10 శాతం మంది పేదవారుగా ఉన్నారని చెప్పేందుకు ప్రభుత్వం తరఫున డాటా ఉన్నదా...? ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు సుప్రీంకోర్టులో ఏ విధంగా 10% అగ్రకులాల వారి లో పేదవారి శాతం దేశ జనాభాలో రెండు శాతం కూడా లేదు. అటువంటిప్పుడు రెండు శాతం వారికి 10 శాతం రిజర్వేషన్ల ఇదేమి అన్యాయం అయితే బీసీలు 60 శాతం ఉన్నవారికి



ఎలాంటి రిజర్వేషన్లు అమలు చేయవచ్చును ఇప్పుడు ఉన్న రిజర్వేషన్లు బీసీలకు 25 నుంచి 27% ఎస్సీలకు 15% ఎస్ టి ఆరు శాతం మైనార్టీ కి నాలుగు శాతం ఉన్నాయి కాబట్టి రాజ్యాంగ సవరణ చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 80 నుండి 90% వరకు రిజర్వేషన్లు పెంచాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాప శివరాములు నేత జిల్లా ఉపాధ్యక్షులు శ్రీగాధ రమేష్ మహారాజా మోహనా చారి ఎండి ఉస్మాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దోళ్ల మహేష్ కురుమ జిల్లా సహాయ కార్యదర్శి మెరుగు రవికుమార్ పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమే లక్ష్యం




**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ తునికి వేణు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీపై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేపట్టే చోటును ఫీల్డ్ అసిస్టెంట్లు చూపెడతారని, జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డులు అందజేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరికి వంద రోజులు ఉపాధి కల్పించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సదాశివ్, గ్రామ వార్డు సభ్యులు, నాయకులు అంబల్ల మల్లేశం, సరస్వతి ప్రభాకర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి



**బోధన్, ప్రభాతవార్త**
ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని బోధన ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. బ్రదర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ కార్డుకు నమోదు చేసుకోవాలని సూచించారు. బోధన్ నియోజకవర్గంలో ఓటర్ శాతం తక్కువగా ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## జీవాలతో దళిత కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి



**నిజాంసాగర్ నవంబర్ 10, ప్రభాతవార్త:**
జీవాలతో దళిత కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని మండల పశుసంవర్ధక శాఖ అధికారి సయ్యద్ యూనుస్ అన్నారు. గురువారం నిజాంసాగర్ మండలంలోని గాలీపూర్ గ్రామంలో దళిత బంధు పథకం కింద గొర్రెలు ఐదు యూనిట్లు మంజూరు కావడంతో గొర్రెలను లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మండల పశుసంవర్ధక శాఖ అధికారి సయ్యద్ యూనుస్ లు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ గ్రామాలలోని జీవాలకు మేపుకోని అభివృద్ధి చెందే విధంగా లబ్ధిదారులు కృషి చేయాలన్నారు. జీవాలకు రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా లబ్ధిదారులు ఎప్పటికప్పుడు జీవాలను పరిశీలించాలన్నారు. నిరుపేద దళిత కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా దళిత కుటుంబాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్నారు. పంపిణీ కార్యక్రమంలో విఎల్ఓ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారిన వార్డు సభ్యులతో టీఆర్ఎస్ పార్టీకి సంబంధం లేదు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండలంలోని కంచర్ల గ్రామ ఒకటో వార్డు సభ్యుడు పోశెట్టి రాజు బుధవారం బిజెపి పార్టీలో చేరిన విషయం తెలిసిందే, కాగా పోశెట్టి రాజు టిఆర్ఎస్ పార్టీ నుండి గెలవలేదని, అతనికి టిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, బిజెపి నాయ కులు టిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్ బిజెపిలో చేరాలని తప్పుడు ఆరోపణలు మానుకోవాలని గ్రామ సర్పంచ్ చంద్రకళ మాధవరెడ్డి దం పతులు సూచించారు. టిఆర్ఎస్ పార్టీ గ్రామంలో ప్రభుత్వ విప్‌గంపగోవర్ధన్ సహకారంతో బలంగా ఉందని సూచించారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
బిక్కనూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైన జిల్లా ఆర్ఎంపీ పి ఎం పి వైద్యుల సంఘ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ ను గురువారం మండల మెడికల్ అసోసియేషన్ మరియు ఆర్ఎంపీ పి.ఎం.పి డాక్టర్లు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు అతిమాముల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నిక కావడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గంగాధర్, సుదర్శన్, అబ్దుల్ బారి, మహమ్మద్ గౌస్, కృష్ణారెడ్డి, మెడికల్ అసోసియేషన్ సభ్యులు సిద్ధగిరి, అక్తర్, తమ్మల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా




**నిజాంబాద్ టౌన్, ప్రభాతవార్త**
నిజాంబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్త కలెక్టరేట్ బైపాస్ రోడ్డు లో గల ఏఐటీయూసీ కార్యాలయం నుండి వందలాది మంది కార్మికులు కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వెళ్లి నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లిఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయలి మాట్లాడుతూ 103 సంవత్సరాలుగా ఈ దేశంలో కార్మికులు పోరాడి సాధించిన 44 చట్టాల్లో 29 చట్టాలను నాలుగు %ఎశీసవ% ల కింద మార్చి యాజమాన్యాలకు అనుకూల విధా నాల తీసుకొచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేట్ వ్యక్తులకు కారు చౌకగా అమ్మకానికి పెట్టి ప్రభుత్వ ఆస్తులు అమ్ముతూ పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపిన నరేంద్ర మోడీకి తెలంగాణకు వచ్చే హక్కు లేదని హెచ్చరించారు. బ్యాంకుల్ని ప్రైవేటుపరం చేసి రక్షణ రంగం, ఎల్ఐసి, రైల్వేలను ప్రైవేట్ పరం చేసే మోడీ వాటిని ఉపసంహరించుకున్న తర్వాతనే తెలంగాణలో అడుగు పెట్టారని, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని జాతికం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి అనిల్ నాయకులు రమేష్, జాఫర్, సాయిలు, బసప్ప కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల జోలికి వస్తే ఊరుకునేది లేదు




**నిజాంబాద్ టౌన్, ప్రభాతవార్త**
మున్నూరు కాపుల జోలికొస్తే ఊరుకునేది లేదని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ హెచ్చరించారు. నగరంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఓటమిని జీర్ణించుకోలేక ఈడి దాడులు చేస్తున్నారని ఆరోపించారు. దాడులుచేస్తేసహించేదిలేదనిస్పష్టం చేశారు.

## సాంఘిక బహిష్కరణ చేసిన సభ్యులపై చర్యలు తీసుకోవాలి



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
జాక్రాన్ పల్లి మండల కేంద్రంలో 85 కుటుంబాలకు పైగా గౌడ కులస్తులను జాక్రాన్ పల్లి వీడీసీ బహిష్కరించడాన్ని భిక్కనూర్ గౌడ నాయకులు ఖండిస్తున్నమన్నారు. అన్ని కుల వృత్తుల మాదిరిగానే గ్రామాలలో గౌడ కులస్తులు కల్లు గీతా వృత్తితోపాటు కల్లు అమ్మకాలు సాగిస్తున్నామన్నారు. బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కావున గ్రామ కమిటీ సభ్యులపై చర్య తీసుకుని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, అధ్యక్షుడు లింగాల సిద్ధ గౌడ్, సురేందర్ గౌడ్, లింగాల స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**



విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించాలని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రభావతి గురువారం నిర్వాహకులకు సూచించారు. ఆమె మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థిని, విద్యా ర్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముజీబుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చదువుల తల్లికి ఆర్థిక సహాయం

**లింగంపేట ప్రభాతవార్త**



కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం లోని భవాని పేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గర్నే రసజ్ఞ ఇటీవల వెల్లడించిన, నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి ఎంబీబీఎస్‌లో సీటు సాధించగా, ఆ విద్యార్థినికి మంగళవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ క్యాంప్ కార్యాలయంలో రూ.50,000/- ఆర్థిక సహాయం అందించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదువుకొని తలిదండ్రులకు, ఊరికి మంచిపేరు తీసుకురావాలని, డాక్టర్‌గా ప్రజలకు మంచి సేవ చేయా లని విద్యార్థినికి సూచించాడు.ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఉపసర్పంచ్ కొలిమి కుమార్,ఎంపిటిసి ఆకుల సురేందర్, టిఆర్ ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ మదర్ పాష, ప్రకాష్, మనోహర్, సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

## ధాత్రి టౌన్షిప్ రిజిస్ట్రేషన్ నాటికే సకల సౌకర్యాలు

### జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**నిజామాబాద్ ప్రభాతవార్త**
నిజామాబాద్ నగరానికి అనుకొని ఉన్న మల్లారం వద్ద ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన ధాత్రి టౌన్షిప్లో రిజిస్ట్రేషన్ నాటికి సకల సౌకర్యం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. ప్లాట్ల కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ జరిగే సమయానికి డ్రైనేజీ, రోడ్లు, విద్యుదీకరణ సకల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే దాదాపు బీటి రోడ్ల నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రధాని దిష్టి బొమ్మ దగ్ధం

**మోర్తాడ్, ప్రభాతవార్త**
బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం శెట్ పల్లి గ్రామంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి శివ లింగు శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం వారి ఆధ్వర్యంలో మున్నూరు కాపు ముద్దుబిడ్డ అయినా మంత్రి గంగుల కమలాకర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇళ్లలో ఈ డి, ఐటీ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని నిరసన తెలుపుతూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల ఎదుగుదలను ఓర్వలేకనే కేంద్రం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు.. అనంతరం దొన కల్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మున్నూరు కాపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మునురుకాపులకు అండగా ఉన్నారని మున్నూరు కాపు బిడ్డలకు రాష్ట్రంలోని మున్నూరు కాపు సంఘం సభ్యులు అండగా ఉంటారని ఇటువంటి దాడులు చేయడం సరికాదని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో శెట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నవీన్, ఉప సర్పంచ్ బబ్బూర్ లింబన్న, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గురజాల కన్నారెడ్డి, పుప్పల దినేష్, మోర్తాడ్ మండలం మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

